ఈనాడు
epaper.eenadu.net

అంగన్‌వాడీ టీచర్ల కొలువులకు వేళాయె

కొత్తగూడెం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలోని ఐసీడీఎస్ 11 ప్రాజెక్ట్‌ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ కొలువులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 178 ఉద్యోగాల భర్తీకి ఇంటర్ ఉత్తీర్ణత పొంది, జులై 1, 2026 నాటికి 18 నుంచి 35 ఏళ్లు మించకుండా, స్థానికత కలిగిన మహిళా అభ్యర్థులు, దివ్యాంగులు వినికిడి పరికరాలు వినియోగించి వినగలిగే, అంధత్వం గల ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించే సామర్థ్యం, అంగవైకల్యంగల ప్రాథమిక విద్యా బోధన, పిల్లలను సంరక్షించగల మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. వివరాలకు వైబ్‌సైట్, స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 18 సాయంత్రం 5 వరకు http:///wdcw.tg.nic.in ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేయాలని, దరఖాస్తుదారులు ఈనెల 20 నుంచి ఆగస్టు 7 వరకు ధ్రువ పత్రాల పరిశీలన చేసుకోవాలన్నారు. అత్యధికంగా పాల్వంచ, అత్యల్పంగా చంద్రుగొండ ప్రాజెక్ట్‌ల్లో అంగన్‌వాడీ టీచర్ కొలువుల ఖాళీలున్నాయి. టీచర్ పోస్టుల రిజర్వేషన్ వివరాలు వైబ్‌సైట్‌లో, ప్రాజెక్ట్ అధికారుల వద్ద వివరాలు ఉన్నాయి.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా పోస్టుల ఖాళీలు..

అశ్వారావుపేట (11), బూర్గంపాడు (10), చంద్రుగొండ (8), చర్ల (12), దమ్మపేట (16), దుమ్ముగూడెం (12), కొత్తగూడెం (16), మణుగూరు (24), పాల్వంచ (29), టేకులపల్లి (19), ఇల్లెందు (21)